భగ్గుమన్న బీఆర్ఎస్

- కక్షతోనే ఎమ్మెల్సీ కవిత అరెస్టు
- చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య
- జిల్లా వ్యాప్తంగా బీజేపీ దిష్టిబొమ్మలు దహనం, రాస్తారోకోలు
- మోదీ డౌన్ డౌన్ అంటూ పెద్ద ఎత్తున నినాదాలు

షాద్‌నగర్ : నిరసన తెలుపుతున్న మాజీ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్, బీఆర్ఎస్ నాయకులు

షాబాద్, మార్చి 16: పార్లమెంట్ ఎన్నికల్లో లబ్ధి పొందేందుకే ఎమ్మెల్సీ కవితను కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కక్షపూరితంగా అరెస్ట్ చేయించిందని చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య అన్నారు. ఎమ్మెల్సీ కవిత అరెస్టును నిరసిస్తూ శనివారం చేవెళ్ల నియోజకవర్గ కేంద్రంలోని బీజాపూర్-హైదరాబాద్ జాతీయ రహదారిపై బీఆర్ఎస్ పార్టీ శ్రేణులతో కలిసి నిరసన వ్యక్తం చేశారు. మోదీ డౌన్ డౌన్ బీఆర్ఎస్ కార్యకర్తలు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. కవితను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. మహిళా అనే గౌరవం కూడా లేకుండా రాత్రికే రాత్రే అరెస్ట్ చేసి తీసుకుపోవడం దారుణమన్నారు. ఎన్నికల సమయంలో మోదీ ప్రభుత్వానికి ఈడీ గుర్తుకువస్తుందని, ఇంతకు ముందు అసెంబ్లీ ఎన్నికల సమయంలో కూడా ఈడీ హడావుడి చేసిందని గుర్తు చేశారు. పార్లమెంట్ ఎన్నికలు దృష్టిలో ఉంచుకుని శ్రీరాముని ముందుకు తీసుకువస్తున్నారని, శ్రీరాముడు అందరికి దేవుడేనని, తాము కూడా శ్రీరాముడికి రూ.లక్షా 111 చందా ఇచ్చామని, ఇప్పటి వరకు తనకు అక్షింతలు కూడా ఇవ్వలేదన్నారు. దేవుడి పేరుతో రాజకీయాలు తగవన్నారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ కర్నె శివప్రసాద్, తెలంగాణ ఉద్యమకారుడు దేశమళ్ల ఆంజనేయులు, బీఆర్ఎస్ నాయకులు మర్పల్లి కృష్ణారెడ్డి, కొంపల్లి అనంతరెడ్డి, గిరిధర్‌రెడ్డి, పార్టీ నాయకులు గోపాల్, శేఖర్, చందు తదితరులున్నారు.

ముమ్మాటికి రాజకీయ కక్షే

షాద్‌నగర్ : కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం వారికి సహకరించని పార్టీలు, నాయకులను టార్గెట్ చేసి ఈడీ, పోలీసుల పేరుతో బెదిరింపులకు పాల్పడడం దురదృష్టకరమని, అక్రమ అరెస్టులను తీవ్రంగా ఖండిస్తున్నామని మాజీ ఎమ్మెల్యే వై. అంజయ్యయాదవ్ అన్నారు. కవిత అక్రమ అరెస్టు నిరసనగా షాద్‌నగర్ పట్టణ ముఖ్యకూడలిలో బీఆర్ఎస్ నాయకులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈడీ, పోలీసుల తనిఖీల పేరుతో తమకు అనుకూలంగా లేని వారిని వేధింపులకు గురి చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. లిక్కర్ స్కాం పేరుతో ఎమ్మెల్సీ కవితను ఉద్దేశపూర్వకంగా వేధిస్తున్నారని, కనీసం సుప్రీం కోర్టు సూచనలను కూడా పాటించం లేదని వాపోయారు. ఎమ్మెల్సీ కవితకు న్యాయం జరిగే వరకు బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నిరసనలు కొనసాగుతాయని, నిజానిజాలు అందరికి తెలుసని అన్నారు. పట్టణ ముఖ్యకూడలిలో నిరసన తెలుపుతున్న బీఆర్ఎస్ నాయకులను షాద్‌నగర్ పోలీసులు అరెస్టు చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. అనంతరం సొంతపూచీకపై విడిచిపెట్టారు. కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్మన్ ఈట గణేశ్, మున్సిపల్ చైర్మన్ కొందూటి నరేందర్, వైస్ చైర్మన్ ఎంఎస్ నటరాజ్, కేశంపేట ఎంపీపీ రవీందర్‌యాదవ్, కౌన్సిలర్లు ఈశ్వర్‌రాజు, పావని, శారద, శ్రీనివాస్, పీఏసీఎస్ చైర్మన్ బక్కన యాదవ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ నారాయణరెడ్డి, నాయకులు రాజ్యలక్ష్మి, సత్యనారాయణ, లక్ష్మణ్‌నాయక్, శ్రీధర్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, మురళీధర్, చంద్రశేఖర్, ముస్తఫా, వీరేశం, రామకృష్ణ, దేవేందర్, యుగేందర్, భిక్షపతి, ఈశ్వర్‌రాజు, నర్సింహులు, సత్యనారాయణ, జూపల్లి శంకర్, సాయిప్రసాద్, సలీం, రాఘవేందర్, విజయలక్ష్మి, ఉమాదేవి, విజయ, రాఘవేందర్, బాలాజీ, అశోక్ పాల్గొన్నారు.

భగ్గుమన్న పట్నం బీఆర్ఎస్ శ్రేణులు

ఇబ్రహీంపట్నం : ఎమ్మెల్సీ కవిత అరెస్టుకు నిరసనగా ఇబ్రహీంపట్నంలో పెద్ద ఎత్తున నిరసన వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు మంచిరెడ్డి ప్రశాంత్‌కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో నియోజకవర్గంకు చెందిన అనేకమంది నాయకులు పార్టీ కార్యాలయం నుంచి అంబేద్కర్ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించారు. బీజేపీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. సుమారు గంటసేపు సాగర్ రహదారిపై రాస్తారోకో చేపట్టడంతో పెద్ద ఎత్తున వాహనాలు నిలిచిపోయాయి. అనంతరం బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు ప్రశాంత్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ..కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం రాజకీయ లబ్ధికోసం ప్రతిపక్షాలపై అక్రమ కేసులు బనాయించి లొంగదీసుకోవాలని ప్రయత్నిస్తుందన్నారు. అందులో భాగంగానే ఎమ్మెల్సీ కవితను అక్రమంగా అరెస్టు చేశారని అన్నారు. కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం ఎంపీపీ కృపేశ్, యాచారం జడ్పీటీసీ చిన్నొళ్ల జంగమ్మ, ఇబ్రహీంపట్నం మున్సిపల్ వైస్ చైర్మన్ ఆకుల యాదగిరి, మాజీ చైర్మన్ భరత్‌కుమార్, నాయకులు మొద్దు అంజిరెడ్డి, అరవింద్, జెర్కోని రాజు, చిలుకల బుగ్గరాములు, చీరాల రమేశ్, కొప్పు జంగయ్య, మహేందర్‌రెడ్డి, విఠల్‌రెడ్డి, వేణుగోపాల్‌రావు, భరత్‌కుమార్, జెర్కోని రాజు, రాజ్‌కుమార్, మడుపు శివసాయి, ఆంగోతు ప్రవీణ్‌నాయక్, కానుగుల మహేశ్, కట్ట గణేశ్, పల్లె జంగారెడ్డి, విజయ్, జానిపాషా తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ పాలనలో ప్రజాస్వామ్యం ఖూనీ

కడ్తాల్ : కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తుందని జడ్పీటీసీలు జర్పుల దశరథ్‌నాయక్, ఉప్పల వెంకటేశ్ అన్నారు. ఎమ్మెల్సీ కవిత అక్రమ అరెస్టుకు నిరసనగా కడ్తాల్ మండల కేంద్రంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. హైదరాబాద్-శ్రీశైలం ప్రధాన రహదారిపై నిరసన ర్యాలీ నిర్వహించి, అంబేద్కర్ విగ్రహం ఎదుట ఆందోళన చేశారు. కార్యక్రమంలో డీసీసీబీ డైరెక్టర్ వెంకటేశ్‌గుప్తా, వైస్ ఎంపీపీ ఆనంద్, ఎంపీటీసీలు లచ్చిరాంనాయక్, గోపాల్, మంజుల, ప్రియ, మాజీ జడ్పీటీసీ నర్సింహ, మాజీ సర్పంచ్‌లు లక్ష్మీనర్సింహారెడ్డి, తులసీరాంనాయక్, యాదయ్య, సులోచన, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు శంకర్, నాయకులు సాయిలు, చంద్రమౌలి, రమేశ్‌నాయక్, రామకృష్ణ, పాండు, రమణ, నర్సింహ, జంగయ్య, రామచంద్రయ్య, లాయక్‌అలీ, వెంకటయ్య, అంజి, కృష్ణ, శ్రీను, శ్రీకాంత్, రమేశ్, మహేశ్, జగన్, గణేశ్, రాజు, వెంకటేశ్, గోపాల్, జైపాల్, వెంకటేశ్, రవి తదితరులు పాల్గొన్నారు.

ఆదిబట్ల : రాజకీయ కక్షతోనే ఎమ్మెల్సీ కవితను అరెస్టు చేశారని మున్సిపల్ కోఆప్షన్ సభ్యుడు పల్లె గోపాల్‌గౌడ్, బీఆర్ఎస్ మున్సిపల్ అధ్యక్ష కార్యదర్శులు కొప్పు జంగయ్య, శ్రీకాంత్ అన్నారు. బీఆర్ఎస్‌ను దెబ్బతీయలేరని, కాంగ్రెస్, బీజేపీలకు గుణపాఠం తప్పదన్నారు.

మొయినాబాద్‌లోని హిమాయత్‌నగర్ చౌరస్తాలో ర్యాలీ నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

మొయినాబాద్ : మండల పరిధిలోని హిమాయత్‌నగర్ చౌరస్తాలో బీఆర్ఎస్ నాయకులు ర్యాలీ నిర్వహించి రాస్తారోకో చేశారు. పోలీసులు వారిని అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. బీజేపీ కుట్రపూరిత రాజకీయాలకు పాల్పడుతుందని నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ రితీశ్‌రెడ్డి, నాయకులు సుధాకర్, గణేశ్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, జయవంత్, నర్సింహాగౌడ్, రాము, రాజు, నర్సింహులు,రాఘవేందర్, తిరుపతిరెడ్డి, కిరణ్, అరవింద్ పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ కవిత అరెస్టు అప్రజాస్వామికం

ఆమనగల్లు : ఎమ్మెల్సీ కవితను అరెస్టు చేయడం అప్రజాస్వామికమని రాష్ట్ర మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేశ్ అన్నారు, ఆమనగల్లు మండల కేంద్రంలో బీఆర్ఎస్ మండల, పట్టణ అధ్యక్షులు పోనుగోటి అర్జున్‌రావు, నేనావత్ పత్యానాయక్ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. జాతీయ రహదారిపై కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. బీజేపీ దిష్టిబొమ్మను దహనం చేశారు. కార్యక్రమంలో ఆమనగల్లు, కడ్తాల్ జడ్పీటీసీలు అనురాధ, దశరథ్‌నాయక్, డీసీసీబీ డైరెక్టర్ వెంకటేశ్, మాజీ సర్పంచ్ లక్ష్మీనర్సింహారెడ్డి, నాయకులు సయ్యద్ ఖలీల్, బాలస్వామి, జోగు వీరయ్య, సుభాశ్, రమేశ్ నాయక్, శంకర్, కిరణ్, లండం యాదయ్య, ఆనంద్ పాల్గొన్నారు.

ఆమనగల్లు : నిరసన ర్యాలీ నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

ఆకట్టుకున్న వీధినాటకం

యాచారం, మార్చి16: మండలంలోని కొత్తపల్లి గ్రామంలో సతీ అనసూయ వీధి నాటకంను శుక్రవారం రాత్రి ప్రదర్శించారు. ఆధునిక కాలంలోనూ అలనాటి వీధి నాటకం చూపరులను ఎంతగానో అలరించింది. కళాకారుల ఆట, పాటలు ప్రేక్షకుల మదిని గెలుచుకున్నాయి. గ్రామంలో వీధి నాటకం ప్రదర్శించడంలోఎంతో అనుభూతినిచ్చిందని కళాకారులు పేర్కొన్నారు.

పౌరాణిక నాటక ప్రదర్శన

షాద్‌నగర్‌టౌన్ : మొయినాబాద్ మండలం కనకమామిడి గ్రామంలో సద్గురు వారణాసి రామయ్య ప్రభువు 82వ వార్షికోత్సవం సందర్భంగా తెలంగాణ సినిమా, టీవీ, రంగస్థలం అభివృద్ధి సంస్థ సౌజన్యంతో షాద్‌నగర్ శ్రీ కళాజ్యోతి సాంస్కృతిక సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం రాత్రి నిర్వహించిన మైరావణ పౌరాణిక నాటక ప్రదర్శన అందరిని ఆకట్టుకుంది. మూడు రోజులుగా పౌరాణిక నాటక ప్రదర్శన చేయడం జరిగిందన్నారు. కార్యక్రమంలో సెంట్రల్ ఫిల్మ్ సెన్సార్ బోర్డు సభ్యుడు టీ.వీ రంగయ్య, ఫరూఖ్‌నగర్ మండల హాజిపల్లి గ్రామ మాజీ సర్పంచ్ శ్రీనివాస్ పాల్గొని కళాకారులను అభినందించారు.

యువత స్వచ్ఛందంగా ముందుకు రావాలి

నిర్వహించిన రక్తదాన శిబిరంలో పాల్గొన్న ఎమ్మెల్సీ సురభివాణిదేవి

మొయినాబాద్, మార్చి 16 : యువత రక్తదానం చేయడానికి స్వచ్ఛందంగా ముందుకు రావాలని ఎమ్మెల్సీ సురభివాణిదేవి అన్నారు. మండల పరిధిలోని హిమాయత్‌నగర్ రెవెన్యూలోని విద్యాజ్యోతి ఇంజినీరింగ్ కళాశాలలో పీవీ నరసింహారావు మెమోరియల్ చారిటబుల్ ట్రస్టు సహకారంతో నేషనల్ సర్వీస్ స్కీమ్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరంను ఏర్పాటు చేశారు. సుమారుగా 200 మంది విద్యార్థులు రక్తదానం చేశారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సాయిబాబారెడ్డి, డీన్ డాక్టర్ పద్మజ, అకాడమిక్ కో ఆర్డినేటర్ జి శ్రీలత, సీనియర్ ఏవో వెంకటాచలం, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

వైభవంగా వేణుగోపాలస్వామి రథోత్సవం

వేణుగోపాలస్వామి రథోత్సవంలో పాల్గొన్న గ్రామస్తులు

కడ్తాల్, మార్చి 16 : మండల పరిధిలోని చరికొండ గ్రామంలో వెలసిన రుక్మిణీసత్యభామ సమేత వేణుగోపాలస్వామి వారి బ్రహ్మోత్సవాలు ఘనంగా కొనసాగుతున్నాయి. బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం తెల్లవారుజామున స్వామి వారికి అభిషేకాలు, కుంకుమార్చన, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వివిధ రకాల పూలతో అందంగా ముస్తాబు చేసిన పెద్ద తేరులో దేవతా ఉత్సవ మూర్తులను ప్రధాన వీధులగుండా ఊరేగించారు. పోలీసులు బందోబస్తును ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త చక్రవర్తి శ్రీనివాసాచార్యులు, అర్చకులు కృష్ణామాచార్యులు, రామాచార్యులు, వేణుగోపాలచార్యులు, కిరణాచార్యులు, ఎంపీటీసీ రాములుగౌడ్, నాయకులు నర్సింహాగౌడ్, లక్ష్మయ్యగౌడ్, జంగయ్యగౌడ్, భీష్మాచారి, బాలకృష్ణగౌడ్, రాజీవ్‌గౌడ్, దుర్గయ్య, నరేశ్ గౌడ్, లింగం, ముత్యాలు, అనిల్, మహేశ్, వెంకటయ్య, భక్తులు పాల్గొన్నారు.

చిన్నారులకు పౌష్టికాహారం అందించాలి

అంగన్‌వాడీ కేంద్రాన్ని పరిశీలిస్తున్న ఎంపీడీవో నరేందర్‌రెడ్డి

యాచారం, మార్చి16: అంగన్‌వాడీ చిన్నారులకు పోషకాలతో కూడిన పౌష్టికాహారాన్ని అందించాలని ఎంపీడీవో నరేందర్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని అంగన్‌వాడీ కేంద్రం, నర్సరినీ, బృహత్ పల్లె ప్రకృతివనాన్ని పరిశీలించారు. తాగునీటి సరఫరాపై ఆరా తీశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నర్సరీ మొక్కలు ఎండిపోకుండా సంరక్షించాలన్నారు. వేసవిలో ప్రజకు నీటి సమస్య తలెత్తకుండా అధికారులు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. పైప్‌లైన్ మరమ్మతులు ఉంటే వెంటనే చేయించాలన్నారు.

పరీక్షా ప్యాడ్ల పంపిణీ

తుర్కయాంజాల్, మార్చి 16 : మున్సిపాలిటీ పరిధి తొర్రూర్ ప్రభుత్వ పాఠశాల పదవ తరగతి విద్యార్థులకు తొర్రూర్‌కు చెందిన భీమిడి అభిలాశ్ వారి కుటుంబ సభ్యులు భీమిడి రాజిరెడ్డి,రుక్మమ్మల జ్ఞాపకార్థం శనివారం పరీక్ష ప్యాడ్లను శనివారం అందజేశారు. ఈ సందర్భంగా హెచ్ఎం సత్తిరెడ్డి మాట్లాడుతూ.. విద్యార్థులు కష్టపడి చదువి మంచి ఫలితాలను సాధించాలన్నారు.

యాచారం, మార్చి16: మండలంలోని కొత్తపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదోతరగతి విద్యార్థులకు గ్రామానికి చెందిన యువకులు కంబాలపల్లి విప్లవకుమార్, పోలె శివ పరీక్ష ప్యాడ్లు, పెన్నులు, పెన్సిళ్లను శనివారం అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆలయ ఆవరణలో అన్నదానం

అబ్దుల్లాపూర్‌మెట్, మార్చి 16 : కవాడిపల్లి గ్రామంలోని కోదండ రామచంద్రస్వామి ఆలయంలో శనివారం ఉదయం విష్ణు సమస్రనామ స్తోత్రముల పారాయణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. జడ్పీటీసీ బింగి దాస్‌గౌడ్, వైస్ ఎంపీపీ కొలన్ శ్రీధర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ ఇరుగు చిత్తారి దంపతులు స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు. మాజీ సర్పంచ్ ఇరుగు చిత్తారి-వనిత దంపతుల 15వ వివాహ వార్షికోత్సవం సందర్భంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు ఎడ్ల కృష్ణారెడ్డి, కొలన్ కొండల్‌రెడ్డి, జాపాల కిట్టుయాదవ్, ఎర్రకోలు బుచ్చయ్యయాదవ్, ధర్మారెడ్డి, బుచ్చయ్య, కుటుంబ సభ్యులు ఆగమయ్య, శివ, ఇరుగు శ్రీకాంత్, నవచైతన్య పాల్గొన్నారు.

బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేయరాదు

కార్యక్రమంలో పాల్గొన్న కౌన్సిలర్

తుర్కయాంజాల్, మార్చి 16 : బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేయకూడదని, మున్సిపాలిటీ స్వచ్ఛ్ ఆటోలకు అందజేయాలని కౌన్సిలర్ కుంట ఉదయశ్రీ అన్నారు. శనివారం ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమంలో భాగంగా మున్సిపాలిటీ పరిధిలోని 20వ వార్డులోని పలు కాలనీలలో చెత్తను తొలగించారు. కలుపు మొక్కలను తొలగించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మున్సిపాలిటీని ప్లాస్టిక్ రహిత మున్సిపాలిటీగా తీర్చిదిద్దేందుకు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపాలిటీ శానిటేషన్ అధికారి ప్రవీణ్‌కుమార్, నాగేశ్, ఈఈ హరీశ్, సిబ్బంది పాల్గొన్నారు.

నేడు, రేపు తిమ్మారెడ్డిగూడలో బోనాలు

షాబాద్, మార్చి 16: షాబాద్ మండలంలోని తిమ్మారెడ్డిగూడ గ్రామంలో ఆదివారం, సోమవారం బోనాలు నిర్వహిస్తున్నట్లు గ్రామ పెద్దలు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. గ్రామంలో ఆదివారం మల్లన్న బోనాలు, సోమవారం బీరప్ప బోనాలు, జాతర ఉత్సవాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. గ్రామస్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి బోనాలను విజయవంతం చేయాలని వారు కోరారు.

రాజీ మార్గమే రాజమార్గం

ఇబ్రహీంపట్నం, మార్చి 16 : రాజీమార్గంకు మించిన రాజమార్గం లేదని ఇబ్రహీంపట్నం సీనియర్ సివిల్ జడ్జి శ్రీదేవి అన్నారు. శనివారం ఇబ్రహీంపట్నం కోర్టు ఆవరణలో నిర్వహించిన లోక్‌అదాలత్‌లో ఆమె పాల్గొన్నారు. కేసుల సత్వర పరిష్కారానికి లోక్ అదాలత్‌లు ఎంతో దోహదపడతాయని తెలిపారు. ఆదిబట్ల పోలీస్ స్టేషన్ పరిధిలో ఐపీసీ కేసులు 92, 531 పిట్టికేసులు, ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలో 55 ఐపీసీ కేసులు, 438 పిట్టికేసులు, యాచారం పోలీస్ స్టేషన్ పరిధిలో 60 ఐపీసీ కేసులు, 397 పిట్టికేసులు, మంచాల పోలీస్ స్టేషన్ పరిధిలో 56 ఐపీసీ కేసులు, 380 పిట్టి కేసులు, గ్రీన్‌ఫార్మాసిటీ పోలీస్ స్టేషన్ పరిధిలో 18 ఐపీసీ కేసులు, 154 పిట్టి కేసులు పరిష్కరించినట్లు తెలిపారు. కార్యక్రమంలో అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి హిమబింధు, ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్‌జడ్జి యశ్వంత్‌సింగ్, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు జగన్, కార్యదర్శి మురళి పాల్గొన్నారు.

415 కేసులు పరిష్కారం

చేవెళ్లటౌన్, మార్చి 16 : వాహనదారులు మద్యం తాగి వాహనలు నడపరాదని రిటైర్డ్ సీనియర్ సివిల్ జడ్జి సాంబశివరావు అన్నారు. శనివారం చేవెళ్ల మండల కేంద్రంలోని జూనియర్ సివిల్ కోర్టు ఆవరణలో లోక్ అదాలత్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాజీమార్గంలో కేసులు పరిష్కరించుకోవాలని సూచించారు. లోక్ అదాలత్‌లో 415 కేసులు పరిష్కరించి రూ.9,87,500లు జరిమాన వేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో చేవెళ్ల ట్రాఫిక్ సీఐ వేంకటేశ్, ఎస్ఐ విఠల్ రెడ్డి, కోర్టు , పోలీసులు సిబ్బంది పాల్గొన్నారు.

3303 కేసుల పరిష్కారం

షాద్‌నగర్‌టౌన్ : షాద్‌నగర్ కోర్టులో నిర్వహించిన లోక్ అదాలత్‌లో 3303 కేసులు పరిష్కరించినట్లు మండల న్యాయసేవాధికార సంస్థ చైర్మన్, సీనియర్ సివిల్ జడ్జి రాజ్యలక్ష్మి తెలిపారు. లోక్ అదాలత్‌తో సమయం వృథా కాకుండా కేసులను సత్వర పరిష్కరించుకోవచ్చన్నారు. ఈ లోక్ అదాలత్‌లో క్రిమినల్ కేసులు 186, సివిల్ కేసు ఒకటి, డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు 383, పిట్టి కేసులు 2730, బ్యాంక్ పీఎల్‌సీ ఒకటి, ల్యాండ్ పీఎల్‌సీ రెండు కేసులు పరిష్కరించినట్లు తెలిపారు. కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ రవీంద్రసింగ్, జూనియర్ సివిల్ జడ్జి జీవన్ సూరజ్‌సింగ్, అడిషనల్ సివిల్ జడ్జి ధీరజ్‌కుమార్, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు వేణుగోపాల్ పాల్గొన్నారు.

ఇబ్రహీంపట్నం :లోక్‌అదాలత్‌లో మాట్లాడుతున్న సీనియర్ సివిల్‌జడ్జి శ్రీదేవి

ఆమనగల్లు : రాజీయే రాజమార్గం అని ఆమనగల్లు జూనియర్ సివిల్ జడ్జి కాటం స్వరూప అన్నారు. ఆమనగల్లు పట్టణంలోని కోర్టు ప్రాంగణంలో జాతీయ లోక్ అదాలత్ నిర్వహించారు. మొత్తం 1609 కేసులు పరిష్కరించినట్లు తెలిపారు. కార్యక్రమంలో లోక్ అదాలత్ సభ్యుడు ఆంజనేయులు, ఏపీపీ కార్తిక్, మాడ్గుల సీఐ విష్ణువర్ధన్ రెడ్డి, ఎస్ఐలు బలరాంనాయక్, శ్రీకాంత్, న్యాయవాదులు రామకృష్ణ, ఎర్రవోలు శేఖర్, వస్పుల మల్లేశ్, మధు, గణేశ్, జగన్, శ్రీను పాల్గొన్నారు.

ఆమనగల్లు: జాతీయ లోక్ అదాలత్ నిర్వహిస్తున్న ఆమనగల్లు జూనియర్ సివిల్ జడ్జి కాటం స్వరూప

నకిలీ పత్రాలతో భూ కబ్జాకు యత్నం .. అరెస్టు

వివరాలు వెల్లడిస్తున్న నార్సింగి ఏసీపీ రమణగౌడ్

షాబాద్, మార్చి 16: నకిలీ డాక్యుమెంట్లను సృష్టించి సుమారు రూ.60 కోట్లు విలువ చేసే భూమిని కాజేయాలని యత్నించిన వ్యక్తులను పోలీసులు అరెస్ట్ చేశారు. నార్సింగి ఏసీపీ రమణగౌడ్ తెలిపిన వివరాల ప్రకారం.. కాకినాడకు చెందిన ముళ్లపూడి వీర వెంకటసత్యనారాయణరావు, అతడి స్నేహితులు కలిసి 2005 సంవత్సరంలో ప్రొగ్రేసివ్ ఆగ్రో సర్వీసెస్ అను పేరు మీద శంకర్‌పల్లి గ్రామ రెవెన్యూ పరిధిలో గల సర్వేనెంబర్ 334/335లోని 5ఎకరాల 12గంటల భూమిని కొనుగోలు చేశారు. కాకినాడ, విజయవాడ, మచిలీపట్నానికి చెందిన కొందరు వ్యక్తులు ఈ భూమిని కాజేయాలని కుట్రపూరితంగా ఆలోచించి భూమికి సంబంధించిన నకిలీ డాక్యుమెంట్లను సృష్టించారు. బ్రతికి ఉన్న ముళ్లపూడి వీర వెంకటసత్యనారాయణరావు 2014లోనే చనిపోయినట్లుగా నకిలీ డెత్ సర్టిఫికెట్‌ను, అతని వారసునిగా ముదాగుల వరప్రసాద్ అనే వ్యక్తి నకిలీ ఆధార్‌కార్డు సృష్టించి ఈ భూమిని మరొక నలుగురు వ్యక్తుల పేర్ల మీద రిజిస్ట్రేషన్ చేశారు. ఈ విషయంలో ముళ్లపూడి వీర వెంకటసత్యనారాయణరావు శంకర్‌పల్లి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయడంతో పోలీసులు కేసు నమోదు చేశారు. కేసు పరిశోధనలో భాగంగా కాకినాడ, విజయవాడకు వెళ్లి అక్కడ గల అడ్రస్‌లను సంబంధించిన వ్యక్తులను విచారించగా నేరస్తులు చేసిన మోసం బయటపడింది. ఈ కేసులో ప్రస్తుతం నలుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకుని విచారించగా నేరం చేసినట్లు అంగీకరించారు. ఇంకా కొంత మంది వ్యక్తులు పరారీలో ఉన్నారు. సమావేశంలో సీఐ అబిభూల్లాఖాన్, డిటెక్టివ్ సీఐ నాగరాజు, ఎస్ఐ సంతోష్‌రెడ్డి తదితరులున్నారు.

ఎమ్మెల్యేను కలిసిన మైనింగ్ జోన్ భూ బాధితులు

అబ్దుల్లాపూర్‌మెట్, మార్చి 16 : బండరావిరాల సర్వే నం 286 మైనింగ్ జోన్‌లో భూములు కోల్పోయిన 50 మందికి రైతులు శనివారం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డిని కలిశారు. దీనికి సంబంధించిన ఫైల్ పెండింగ్‌లో ఉందని రైతులు తెలపడంతో వెంటనే ఎమ్మెల్యే ఫైనాన్స్ సెక్రటరీతో మాట్లాడి తెలుసుకున్నారని తెలిపారు. అవసరమైతే మంత్రితో ఈ విషయం పై చర్చించి సమస్యను త్వరలోనే పరిష్కరించేదుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారన్నారు. కార్యక్రమంలో కవాడి శ్రీనివాస్‌రెడ్డి, కొత్త కిషన్‌గౌడ్, అరుణ్‌కుమార్‌గౌడ్, శివరామకృష్ణ, శివశంకర్, బలరాం, అర్జున్, రైతులు బంగారి మైసయ్య, లక్ష్మణ్, బంగారి మధు, కందికంటి నర్సింగ్‌రావు, ఏర్పుల నందు తదితరులు పాల్గొన్నారు.

గురునానక్‌లో హెచ్ఆర్ కాంక్లేవ్ 2024 సదస్సు

ఇబ్రహీంపట్నంరూరల్, మార్చి 16 : గురునానక్ విద్యాసంస్థల్లో మొదటిసారిగా 20 బహుళజాతి కంపెనీలు సదస్సు నిర్వహించటం ఎంతో సంతోషించదగ్గ విషయమని గురునానక్ విద్యాసంస్థల చైర్మన్ గగన్‌దీప్ సింగ్ కోహ్లీ అన్నారు. శనివారం కళాశాలలో హెచ్ఆర్ కాంక్లేవ్ 2024 అనే పేరుతో 20 బహుళజాతి కంపెనీలతో నిర్వహించిన సదస్సులో 2500 మంది విద్యార్థులు జాతీయస్థాయి సదస్సును నిర్వహించారు. కార్యక్రమంలో హెడ్‌టాక్స్ హెక్సగోన్ మనోజ్‌పొట్లూరి, సీహెచ్ఆర్‌వో రీనాదాస్, వర్తుసాసీనియర్ డైరెక్టర్ వెంకటచలపతి, డేవిడ్ ఎండీ జోషువా, హెచ్ఆర్ లీడర్ జోహా, సీనియర్ లీడ్ ఇన్ఫోసిస్ నూతలపాటి, కళాశాల మేనేజింగ్ డైరెక్టర్ హెచ్ఎస్ సైనీ, డైరెక్టర్ వెంకట్‌రావు, ప్రిన్సిపాల్ శ్రీనాథ్‌రెడ్డి, అసోసియేట్ డైరెక్టర్ రిషిసాయల్, జాయింట్ డైరెక్టర్ పార్థసారథి, రంగనాయకులు, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

రేపు ఉచిత కంటి వైద్య శిబిరం

ఆమనగల్లు , మార్చి 16 : లయన్స్ క్లబ్ ఆఫ్ ఆమనగల్లు ఆధ్వర్యంలో ఆమనగల్లు ప్రభుత్వ దవాఖాన ఆవరణలో సోమవారం ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వ